# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | సోమవారం, 28 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 82 | పేజీలు 08 | వెల : 6/-


## రియల్ వ్యాపారం కోసమే

# మూసీ డ్రామా : కేటీఆర్

- పునరుజ్జీవం పేరిట కాంగ్రెస్ దోపిడీ
- పథకాలకు పైసల్లేవంటున్న సర్కార్‌కు
- 'మూసీ'కి లక్షన్నర కోట్లు ఎక్కడివి?: కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



"రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం పేరిట డ్రామా ఆడుతున్నారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోపిడీకి సిద్ధమైంది. మూసీ బ్యూటిఫికేషన్‌కు మేము వ్యతిరేకం కాదు.. లూటిఫికేషన్‌కు మాత్రమే వ్యతిరేకం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఆదివారం నాచారం ఎస్టీపీని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఎంతో ఉందని, రూ.20వేల కోట్లతో మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రచించామని చెప్పారు. ఇప్పుడు రేవంత్ సర్కార్ లక్షన్నర కొట్లతో మూసీ సుందరీకరణ అంటోందని, దీని వెనుక ఢిల్లీకి మూటలు పంపడమే లక్ష్యంగా ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఎస్టీపీల (మురుగు నీటి శుద్ధి కేంద్రాలు) వల్ల మురుగు నీరు శుద్ధి అవుతోందన్నారు. అప్పుడు ఎస్టీపీల కోసం సుమారు రూ.4వేల కోట్లు నిధులు కేటాయించామని, ఆనాడు నిర్మించిన ఎస్టీపీలనే ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారన్నారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవని మంత్రులు అంటున్నారని, అలాంటప్పుడు మూసీ పునరుజ్జీవనానికి రూ.లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తెచ్చి ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల అమలుపై నోరెత్తని కాంగ్రెస్ ప్రభుత్వం.. మూసీ అభివృద్ధి గురించి ప్రయత్నాలు

మిగతా 6లో..

# అధికారికంగా సదర్ వేడుకలు

## ఏటా ప్రభుత్వమే నిర్వహిస్తుంది : సీఎం రేవంత్‌రెడ్డి

- యాదవులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సదర్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్ర ప్రభుత్వమే ఏటా సదర్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పశుసంపద వృద్ధికి యాదవులు చేస్తున్న కృషి చాలా గొప్పదనీ, వారు రాజకీయంగా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ నేతృత్వంలో తెలంగాణ సదర్ సమ్మేళనం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతులను అందంగా అలంకరించి, వాటితో పలు విన్యాసాలు చేయించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్ నగరాభివృద్ధిలో యాదవుల పాత్ర ప్రముఖమైనదని చెప్పారు. నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణమనీ, ఇకపై ఏటా రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా వీటిని నిర్వహిస్తుందన్నారు.

మిగతా 6లో..

# వంట నూనెలు పైపైకి!



- భారీగా పెరిగిన వంటనూనెల ధరలు
- దీపావళి పండగ ముందు సామాన్యులకు షాక్
- గత నెలతో పోల్చితే 37 శాతం పెరిగిన పామాయిల్ ధరలు
- సన్‌ఫ్లవర్, ఆవనూనె ధరల్లోనూ ఇదే పరిస్థితి
- ధరల పెరుగుదలకు దిగుమతి సుంకాల పెంపు కారణం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దీపావళి పండగకు ముందు సామాన్యులకు ధరల దడ మొదలైంది. మార్కెట్లో వంటనూనెల ధరలు భారీగా పెరిగాయి. ఎక్కువగా వినియోగించే పామాయిల్ ధరలు గత నెలతో పోల్చితే ఏకంగా 37 శాతం మేర పెరిగాయి. సన్‌ఫ్లవర్, ఆవనూనెల ధరలు కూడా గత నెలతో పోల్చితే 29 శాతం పెరిగాయి. పండగ సీజన్ వేళ ఈ ధరల పెరుగుదల సామాన్యుల బడ్జెట్‌లను ప్రభావితం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. వంటనూనెను అధికంగా ఉపయోగించే రెస్టారెంట్లు, హోటళ్లు, స్వీట్ షాపుల వ్యయాలు కూడా పెరగనున్నాయి. ధరల పెరుగుదలకు దిగుమతి సుంకాల పెంపు ఒక కారణమని ప్రస్తావించింది. కేంద్ర ప్రభుత్వం గత నెలలో ముడి సోయాబీన్, పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనెలపై దిగుమతి సుంకాలను పెంచింది. ముడి పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ నూనెల దిగుమతి సుంకాలను 5.5 శాతం నుంచి 27.5 శాతం వరకు పెంచిందని పేర్కొంది. ఇక శుద్ధి చేసిన వంట నూనెలపై సుంకాన్ని 13.7 శాతం నుంచి 35.7 శాతానికి పెంచిందని వివరించింది. పెరిగిన సుంకాలు సెప్టెంబర్ 14 నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. వంటనూనెల ధరల పెరుగుదలపై అధికారులు స్పందిస్తూ గత నెలలో ముడి పామాయిల్, సోయాబీన్, పొద్దుతిరుగుడు నూనెల ధరలు వరుసగా 10.6 శాతం, 16.8 శాతం, 12.3 శాతం మేర పెరిగాయని పేర్కొన్నారు. దేశంలో వంటనూనెల డిమాండ్‌లో 58 శాతం దిగుమతి అవుతోందని, భారత్ రెండవ అతిపెద్ద వినియోగదారుగా ఉందని ప్రస్తావించారు. కాగా దిగుమతి సుంకాలను ఇప్పట్లో తగ్గించే అవకాశం లేనందున వినియోగదారులు రాబోయే కొద్ది నెలల పాటు అధిక

మిగతా 6లో..

# సస్పెన్షన్ ఎత్తివేయాలి

- 39మంది స్పెషల్ పోలీసులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి సస్పెన్షన్లకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా
- వివిధ బెటాలియన్లలో నిరసన నల్లగొండ, సిరిసిల్లలో కానిస్టేబుళ్ల కొవ్వొత్తుల ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తమ సహోద్యోగులలో 39 మందిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ బెటాలియన్లలో కానిస్టేబుళ్లు ఆదివారం నిరసనకు దిగారు. వారిని వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో 12వ బెటాలియన్‌కు చెందిన తెలంగాణ స్పెషల్ పోలీస్ (టిజిఎస్‌పి) కానిస్టేబుళ్లు నిరసన తెలిపారు. తమ ఫిర్యాదులను అధికారులు పరిష్కరించడం లేదని భావించిన పోలీస్ యంత్రాంగంలో పెరుగుతున్న అసంతృప్తిని ఈ నిరసన హైలైట్ చేసింది. తమ డిమాండ్లను నెరవేర్చే వరకూ ఆందోళన కొనసాగిస్తామని కానిస్టేబుళ్లు స్పష్టం చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 17వ బెటాలియన్‌కు చెందిన తెలంగాణ స్పెషల్ పోలీసులు ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3వ, 4వ, 5వ, 6వ, 12వ, 13 వ, 17వ పోలీస్ బెటాలియన్లలోని 39 మందిపై శనివారం విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. సస్పెన్షన్‌కు గురైనవారిలో ఆరుగురు సిరిసిల్లలోని 17వ బెటాలియన్ స్పెషల్ పోలీసులున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ పోలీస్ ప్రతినిధులు మాట్లాడుతూ డాలని, కర్నాటక, తమిళనాడు పోలీసుల మాదిరిగా తమకు నిబంధనలు అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా సస్పెన్షన్‌కు గురైన 39 మందిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు.

# రేవ్‌పార్టీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- ఫాంహౌస్ ఎవరిదైనా వదలొద్దు : కిషన్‌రెడ్డి
- బావమరిది ఫంక్షన్‌కి కేటీఆర్ వెళ్లలేదా?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫాంహౌస్ ఎవరిదైనా దర్యాప్తు జరపాల్సిందేనన్నారు. రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు జరగాలని, చట్టాన్ని తనపని తాను చేసుకోనివ్వాలని ప్రభుత్వానికి సూచించారు. దొంగ వీడియోలు తీసి దేశవ్యాప్తంగా జడ్జిలకు పంపిన చరిత్ర ఉన్న బీఆర్ఎస్ కూడా ఇప్పుడు తమపై డ్రగ్స్ కేసులు అక్రమంగా పెడుతున్నారంటూ పెడబొబ్బలు పెడుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఫాంహౌస్ ఫైల్స్ పేరిట ఐదు గంటల పాటు సినిమా చూపించారని గుర్తుచేశారు. నాడు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకోగా, ఇప్పుడు కాంగ్రెస్ నేతలు సామూహికంగా దోచుకుంటున్నారని, రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని దుయ్యబట్టారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. గడిచిన పది నెలల్లో జరిగిన ఒప్పందాలు, చేసిన అప్పులు, ఆస్తుల వివరాలతో మొత్తం ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క హామీని కూడా అమలు చేయలేని దుస్థితిలో ఉన్న ప్రభుత్వం, లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తామంటూ ఎగిరెగిరి పడుతోందని దుయ్యబట్టారు. తెలంగాణకు కేంద్రం అన్యాయం చేసిందంటూ కేసీఆర్ పదేళ్లు మాట్లాడగా.. ఇప్పుడు సీఎం రేవంత్ కూడా అదే పల్లవి ఎత్తుకున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. జన్వాడ ఫాంహౌసలో రేవ్ పార్టీపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ట్విటర్ టిల్లు సహా ఆయన కుటుంబ సభ్యుల పాస్‌పోర్టులను సీజ్ చేయాలని, ఈ కేసు నుంచి ట్విటర్ టిల్లును, ఆయన కుటుంబ సభ్యులను తప్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీసీ ఫుటేజీలను వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. ట్విటర్ టిల్లు బామ్మర్ది ఫాంహౌస్ 'రేవ్ పార్టీ' కేసును నీరుగార్చే కుట్ర మొదలైందని సంజయ్ ఓ ప్రకటనలో ఆరోపించారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న వాళ్లు కూడా ఈ పార్టీలో ఉన్నట్లు తెలిసిందని..

మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
28-10-2024


## టపాసుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి



### అనుమతి లేకుంటే కఠిన చర్యలు : ఏసీపీ శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం టపాసుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న టపాసులు విక్రయదారులు సంబంధిత పోలీస్, ఫైర్ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.నాణ్యమైన టపాసులు విక్రయించాలని సూచించారు. దుకాణదారులు నియమ నిబంధనలు తప్పక పాటించాలన్నారు.టపాకాయల దుకాణాలను సంబంధిత ఖాళీ ప్రదేశాల్లో నెలకొల్పాలని, ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్‌వోసీ సర్టిఫికెట్ పొందుపర్చాలని పేర్కొన్నారు.నిర్లక్ష్యం వహిస్తే భారీ ఆస్తి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.అగ్నిప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నిజామాబాద్ జిల్లాకు చేరుకున్న బీసీ కమిషన్ బృందం







### ఘనంగా స్వాగతం పలికిన అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్

### శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం సందర్శన, అదిలాబాద్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ

### సోమవారం రాత్రి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బస

### ఉమ్మడి జిల్లాల స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల దమాషాపై అభిప్రాయ సేకరణ

### మంగళవారం ఉదయం 10 నుంచి 1గంట వరకు నిజామాబాద్ జిల్లా ప్రజాభిప్రాయ సేకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఉమ్మడి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్న తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఆదివారం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్ద బీ.సీ కమిషన్ బృందానికి జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి,లు విచ్చేయగా, అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి స్రవంతి తదితరులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా అధికారులతో భేటీ అయ్యి స్థానిక పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు. అనంతరం బీసీ కమిషన్ బృందం సభ్యులు శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం సందర్శన కోసం బాసర పుణ్యక్షేత్రానికి బయలుదేరి వెళ్లారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణను పూర్తి చేసుకుని తిరిగి నిజామాబాద్ కు చేరుకోనున్న బీ.సీ కమిషన్ బృందం స్థానికంగా రాత్రి బస చేయనుంది. ఈ నెల 29న మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి అభిప్రాయ సేకరణ జరుపనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల దామాషాపై తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా కమిషన్ కు నివేదించవచ్చని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. స్వాగతం పలికిన వారిలో బీసీ అభివృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం రైతుల నిరసన





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో గత 15రోజుల నుండి వరిధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని వెంటనే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో రైతులు రోడ్డుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భం రైతులు మాట్లాడుతూ...ఒక ఎకరం అంత కన్నా తక్కువగా భూమి కలిగిన రైతులు వరి కోసి సుమారు 10నుండి 15రోజులు అయినా కూడా వారి ధాన్యాన్ని పెద్ద వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదని దీని వల్ల తీవ్ర ఇక్కట్లు పడుతు న్నారన్నారు.కొంతమంది రైతులకు ఋణమాఫీ పథకం అమలు కాలేదని,రైతు భరోసా అసలే రాలేకపోవడంతో పాటు 500 బోనస్ కూడా లేక రైతులు నానా బాధలు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తద్వారా చిన్న, సన్న కారు రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ రైతులు కోలసాయిలు, తోట దేవన్న, శంకర్, సుంకరి పోచయ్య, చిన్న శంకర్, కిషన్, అబ్బయ్య, గోపి,బాయికాడి అబ్బయ్య,బెజ్జంకి పోశెట్టి, పాల్గొన్నారు.

## టిఎస్‌సివి జిల్లా అధ్యక్షునిగా సింగం కృష్ణ

### నినియమించిన రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కురుమ

టైమ్స్ అఫ్ వార్త -సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో సంస్థన్ నారాయణపురంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక చైతన్య వేదికను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా గ్రామము నారాయణపురం ,మండలం నారాయణపురం నివాసి సింగం కృష్ణని నీ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ప్రకటిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది అదేవిధంగా సంస్థకు విశేషమైన కృషి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా టి ఎస్ సి వి విస్తరించడం కోసం కృషి చేయాలన్నారు బాధ్యతలు స్వీకరించిన రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ నర్రి స్వామి,కి రాష్ట్ర కార్యాలయంలో లో జరిగిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాకు టీఎస్ ఏవి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలని అప్పగించినందుకు నర్రి స్వామి,కి హృదయపూర్వక ధన్యవాదాములు నా శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు,దువ్వ నవీన్,అనిమల శ్రీరాము,ముసం చంద్రశేఖర్,రామ ప్రతిజ్ఞ చారి, శ్రీరామ్ నరసింహ,జగన్,రేవనపల్లి బుగ్గ రాములు,గజం శ్రవణ్,పల్లె వెంకట్ రెడ్డి,దోటీ రమేష్, బొల్లేపల్లి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

### విద్యార్థి సంఘం నాయకుడి పై దాడి సరికాదు

### మాకు న్యాయం జరగకపోతే హ్యూమన్ రైట్స్ ని సంప్రదిస్తాం

### విద్యార్థి సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాయికుమార్ పై దాడి చేసిన పట్టణ ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని ఏఐపిఎస్యు నాయకులు ఆదివారం ఏసీపీ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐపీఎస్యు రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బోడ అనిల్, మన్నెకుమార్,సాయికుమార్ లు మాట్లాడుతూ...ఈ నెల 25న రాత్రి పట్టణంలోని సంక్షేమ హాస్టల్ నుండి క్యాటారింగ్ యజమాని విద్యార్థులకు డబ్బు ఆశ చూపించి రాత్రి సమయంలో క్యాటరింగ్ కు తీసుకుపోవడం సరికాదని ఏఐపీఎస్యు విద్యార్థి సంఘం నాయకులు అన్నన్నందుకు క్యాటరింగ్ యజమాని సాయికుమార్ మొబైల్ లాక్కొని కొట్టడం జరిగిందన్నారు. విషయాన్ని స్థానిక పట్టణ పోలీసులకు సమాచారం అందించామని వారు రావడం ఆలస్యం కావడంతో సాయికుమార్ డయల్ 100కి కాల్ చేయడం జరిగిందన్నారు. సంఘటన స్థలానికి వచ్చిన పట్టణ ఎస్ఐ హబీబ్, సిబ్బంది పూర్తిస్థాయి విచారణ చేపట్టకుండా ఫిర్యాదు చేసిన తననే కొట్టడం బాధాకరమన్నారు. ఈ దాడిలో సాయికుమార్ మూడున్నర గ్రాముల వెండి బ్రాస్లెట్,1500 రూపాయలు నగదు పోయినట్లు తెలిపారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టి న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన తనపై దాడి చేయడమే కాకుండా చిత్రహింసలు పెట్టిన ఎస్సై హబీబ్, ఐదుగురు కానిస్టేబుల్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికంగా తనకు న్యాయం జరగకపోతే హ్యూమన్ రైట్స్ కమిషన్ ని ఆశ్రయిస్తామని తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు రామ్ చందర్, నాగేష్,మోసిన్ హన్మాండ్లు, గోపాల్, చిన్న,రవి తదితరులున్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే సహకారంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిసి రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,ఈ యొక్క సిసి రోడ్డు 4వ నాలుగో వార్డులో గౌస్ ఖురేషి ఇంటి నుండి సూరపల్లి యాదగిరి ఇంటి వరకు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్,సింగం కృష్ణ,కాలనీవాసులు తదితరులు.

## ఘనంగా వివేకానంద విద్యాలయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని పద్మా నగర్ లో గల వివేకానంద విద్యాలయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 2003 - 04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ విధంగా కలుసుకొని తమ అనుభవాలను పంచుకునేందుకు బైపాస్ రోడ్డులోని లహరి హొటల్ వేదికయింది. ఆ సంవత్సరం వివేకానంద పాఠశాలలో సుమారు 120 మంది విద్యార్థులు మూడు సెక్షన్ లలో విద్యను అభ్యసించగా అందులో నుంచి సుమారు 85 మందికి పైగా ఈ సమ్మేళనంలో పాల్గొనడం విశేషం.

అంతేకాకుండా సుమారు 30 మంది విద్యార్థినిలు ఇందులో పాల్గొన్న వారు ఉండగా అందులో నుంచి 15 మంది హైదరాబాద్, ముంబై ప్రాంతాల నుంచి నేరుగా హాజరయ్యారు. దీంతో గత నెల రోజులుగా చేసిన వీరి కృషికి ఫలితం దక్కింది. 20 సంవత్సరాల క్రితం ఒకే చోట విద్యనభ్యసించిన వీరు ఆయా రంగాల్లో, ఆయా వృత్తుల్లో, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో, దేశ విదేశాలలో స్థిరపడ్డారు. చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. అంతేకాకుండా అంతా కలిసి సంతోషంగా గడిపారు. విద్యార్థి దశలో గురువులు బోధించిన పాఠాలతోనే ఈ స్థాయికి ఎదిగామని కృతజ్ఞతాపూర్వకంగా అప్పటి గురువులను గుర్తు చేసుకున్నారు. అంతకుముందు తోటి మిత్రులు వారి మధ్య లేకపోవడంతో రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా నివాళులర్పించారు. ఇక జరుపుకున్న ఈ సమ్మేళనంలో ఒక్కొక్కరిగా రీల్స్ చేయించారు. ముగింపులో అందరికీ గుర్తుగా జ్ఞాపికను బహూకరించారు. ఇలాంటి సమ్మేళనాలు మళ్లీమళ్లీ జరుపుకోవాలని, ఈ కలయికకు స్పందించి దూర ప్రాంతాల నుంచి వచ్చి పాల్గొన్న అందరిని అభినందిస్తూ భవిష్యత్తులో ఈ స్నేహభావాన్ని ఇదేవిధంగా కొనసాగించాలని, అందుకు ప్రతి ఒక్కరి సహకారం ఉండాలని ఆకాంక్షించారు.

## బైక్ ను ఢీకొట్టిన బైక్.. ఒకరికి తీవ్రగాయాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ నుండి జాన్కంపేట్ వైపు బైకు పై వెళుతున్న ఓవ్యక్తిని మరో బైకు డీకొట్టడంతో ఆవ్యక్తికి తీవ్రంగా గాయలైన ఘటన ఆదివారం సారంగపూర్ వద్ద చోటుచేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జాన్కంపేట్ గ్రామానికి చెందిన ఉప్పుసురేష్ అనే వ్యక్తి నిజామాబాద్ నుండి జాన్కంపేట్ వైపు బైక్ పై వెళుతుండగా సారంగపూర్ కేడియా రైస్ మిల్లు వద్ద ఓ గుర్తు తెలియని బైక్ డీకోట్టి వెళ్ళిపోయింది.దీంతో బైక్ పై నుండి ఉప్పు సురేష్ కింద పడిపోవడంతో చేతికి,తలకు తీవ్రగాయాలై రక్తస్రావం అయింది. దీంతో స్థానికులు హుటాహుటిన క్షతగాత్రున్ని నిజామాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
28-10-2024



# ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలకు సిపిఎం సిద్ధం





## అట్టహాసంగా 2వ రోజు సిపిఎం 23వ జిల్లా మహాసభ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ అలుపెరుగని పోరాటాలకు సిద్ధం కాబోతుందని జిల్లా మహాసభలో వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) 23వ జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలోని నూతన అంబేద్కర్ భవన్లో సిపిఎం పార్టీ ప్రతినిధుల సభ నిర్వహించారు. ఈ జిల్లా మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు టీ. జ్యోతి, పాలడుగు భాస్కర్, ఎస్వీ రమా హాజరయ్యారు. జమిలి ఎన్నికలు తేవడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే.. జ్యోతి, భాస్కర్ జిల్లా మహాసభలను ఉద్దేశించి జ్యోతి, పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలను తీసుకురావడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడమే అని ఆయన అన్నారు. కేంద్రం మతోన్మాద దాడులను పెంచుతూ నిమ్న వర్గాలపై దాడులు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాకు ఇచ్చిన పసుపు బోర్డు హామీ ఏమైంది అని అన్నారు . దీనికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దగ్గర సమాధానం లేదని విమర్శించారు. అదే విధంగా కేంద్రం నూతనంగా తీసుకోవచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడంతో కార్మికుల పై పని భారం పెరుగుతుందని, వెంటనే నాలుగు లేబర్ కోడ్ లనూ రద్దు చేయాలని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలను యుద్ధ ప్రాతిపదికనగా లెక్కించాలన్నారు. అదేవిధంగా దేశంలో నిరుద్యోగం తారాస్థాయికి చేరిందని, ఉద్యోగ కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు. కుల మతాల మధ్య వైశ్యామ్యాలు పెంచుతున్న బిజెపిని తరిమికొట్టాలని ఇతవు పలికారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఆరు గ్యారెంటీలనూ అమలు చేయకుండా అభాసు పాలవుతుందని అన్నారు. ఈ జిల్లాలో బీడీ పరిశ్రమ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీడి పరిశ్రమలో పనిచేసే వారికి ఉద్యోగ భద్రతతో అన్ని సౌకర్యాలను కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మానిఫెస్టోలో చేర్చిన బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించకపోవడంలోని అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాలను అమలు చేయడంలో విఫలమవుతుందని, ప్రజల ఆగ్రహాన్ని నిలవరించకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమస్యలన్నిటిని పరిష్కరించకపోతే భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించుతామని, దానికి అనుగుణంగా ఈ జిల్లా మహాసభలో భవిష్యత్తు కార్యాచరణని రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఈ మహాసభలో అనేక తీర్మానాలను ప్రవేశపెట్టి ప్రతినిధులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా సెక్రెటరీ మెంబర్లు పెద్ది వెంకట రాముల ు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ జిల్లా నాయకులు, సుజాత, యేషల గంగాధర్, రామ్మోహన్ రావు, కొండ గంగాధర్, నన్నె సాహెబ్, విఘ్నేష్, జంగం గంగాధర్, ప్రజానాట్యమండల జిల్లా కార్యదర్శి సీర్ప లింగం, నాయక్ వాడి శ్రీనివాస్, కటారి రాములు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రెవరెండ్ స్టాన్లీకి ఘనంగా వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక సిఎస్ఐ చర్చ్ లో ఆధ్యాత్మిక సేవలందించిన రెవరెండ్ ఎస్. స్టాన్లీ కి నిజామాబాద్ పాస్టరేట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మెదక్ అధ్యక్ష మండల పరిధిలోని స్థానిక చర్చ్ కు గత మూడు సంవత్సరాల క్రితం ఈయన వచ్చారు. మెదక్ జిల్లా చేగుంట వాస్తవ్యుడైన రెవరెండ్ స్టాన్లీ కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు యుటిసిలో తన ఆధ్యాత్మిక విద్యను పూర్తి చేసుకున్నాడు. అనంతరం నిర్మల్ తదితర ప్రాంతాల్లో దైవ సేవలు అందించారు. అక్కడి నుంచి గత మూడు సంవత్సరాల క్రితం నిజామాబాద్ స్థానిక సీఎస్ఐ చర్చ్ లో డీకన్ గా సేవలను ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఆయన రెవరెండ్ గా ఎదిగారు. అయితే ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ లోని రామ్ కోట్ చర్చ్ కు సహాయక గురువులుగా బదిలీ అయ్యారు. ప్రస్తుతం అక్కడ సేవలందిస్తున్న రెవరెండ్ స్టాన్లీ ని ఈ ఆదివారం జరుపుకున్న ప్రత్యేక ఆరాధనకు నిజామాబాద్ పాస్టరేట్ కమిటీ వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ సిఎస్ఐ చర్చ్ ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ ఆధ్వర్యంలో రెవరెండ్ ఎస్. స్టాన్లీ, ఆయన సతీమణి సోఫియా స్టాన్లీ ని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయక గురువులు రెవరెండ్ ప్రకాష్, రెవరెండ్ కృపాకర్, స్టువర్డ్ పడితేమ్ జయప్రసాద్, ట్రెజరర్ నిరతి పవన్ కుమార్, కోయర్ మాస్టర్ బండారి జేమ్స్ న్యూటన్, బుద్ధా వినోద్ ప్రశాంత్ కుమార్, యూత్ సెక్రటరీ సానం ప్రసన్నకుమార్ బాబ్జి, సరళ సువచ్చన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా గంగాధర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర కబడి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ గంగాధర్ రెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కాసాని తో పాటు వీరేషం, మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న గంగాధర్ రెడ్డి తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భన్ని పురస్కరించుకొని గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగయ్య ద్వారా తనకు రాష్ట్ర సంఘంలో వైస్ ప్రెసిడెంట్ గా అవకాశం దక్కడానికి ముఖ్య కారణమని ఆయనకు ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.

# సి ఎస్ ఐ చర్చ్‌లో ఘనంగా మెడికల్ సండే ఆరాధన




## వైద్యరంగంలోని పలువురికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మెదక్ డయాసిస్ ప్రణాళికను అనుసరిస్తూ స్థానిక నిజామాబాద్ సిఎస్ఐ చర్చ్ లో మెడికల్ సండేగా జరుపుకున్నారు. స్థానిక గురువు ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సిహెచ్ జార్జ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక ఆరాధనకు హైదరాబాదులోని రామ్ కోట్ చర్చ్ సహాయక గురువు రెవరెండ్ ఎస్. స్టాన్లీ ప్రత్యేక ప్రసంగికులుగా హాజరయ్యారు. క్రైస్తవ సమాజంలోని ఎంతోమంది వైద్యరంగంలో తమవంతుగా సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ సేవ దైవత్వానికి నిదర్శనమని గుర్తు చేశారు. సమాజానికి సేవలు అందించేందుకు యేసు క్రీస్తు ప్రభువు వీరిని ఈ విధంగా ఎంచుకున్నారని ఉపమానం ద్వారా బోధిస్తూ ఈ మెడికల్ సండే విశిష్టతను తెలియజేశారు. అనంతరం సిఎస్ఐ చర్చ్ ప్లాస్టరేట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ వైద్య ఆరోగ్య శిబిరాలలో సేవలందించిన డాక్టర్ సుమంత్, డాక్టర్ గంగారాం, డాక్టర్ నిరంజన్, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ రఘు, ఫిజియోథెరపిస్ట్ విజయ్ కుమార్, వినీల, మెడికల్ రిప్రజెంటేటివ్ అజయ్ కుమార్ తోపాటు దివ్యాంగులైన సాంసన్ కుమార్, శామ్యూల్ కుమార్, లతా కుమారి, సాలమన్ కుమార్, హెబ్సిబా, రాజు, కృపాలిని, స్వతంత్ర కళ, జ్యోతి, కృపావరం తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయక గురువులు రెవరెండ్ ప్రకాష్, రెవరెండ్ కృపాకర్, పాస్టరేట్ కమిటీ సభ్యులు జయప్రసాద్, జేమ్స్ న్యూటన్, వినోద్ కుమార్, సరళ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు..




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం పోచారం,ఠాణాకలాన్, జైతపూర్ గ్రామాల్లో ఆదివారం గ్రామ ప్రజలు గ్రామదేవతలకు అత్యంత నియమనిష్ఠలతో బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.బోనాల పండుగ సందర్భంగా గ్రామస్థులు డప్పు వాయిద్యాలతో గ్రామ దేవతల ఆలయాల వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు.గ్రామ పొలిమేరల్లో గల గ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని వేడుకున్నారు. అలాగే పోచారం గ్రామంలో వడ్రంగులు కర్రతో తయారుచేసిన పోచమ్మ తల్లి విగ్రహాన్ని ఆలయం వద్ద ప్రతిష్టించి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు బోనమెత్తగా,ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితురాలు మాతంగి నానీయాదవ్ బోనమెత్తి నృత్యాలు చేస్తూ బాజా బజంత్రిల మధ్య అమ్మవారి ఆలయానికి తరలి వెళ్ళి బోనం సమర్పించారు.ఈసందర్భంగా మాతంగి నానీయాదవ్ మాట్లాడుతూ...గ్రామంలో గ్రామస్థులు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ గ్రామంలో గ్రామ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మకు బోనాలు సమర్పించుకోవడం జరిగిందని దీనికి తనను ముఖ్య అతిథిగా పిలవడం జరిగిందన్నారు.గ్రామంలోని ప్రతీ ఇంటి నుండి గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ మాజీ సర్పంచ్ ఇంద్రకరణ్, ఠాణాకలాన్ మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, పోచారం విడిసి చైర్మన్ అంజనీ కుమార్, సొసైటీ డైరెక్టర్ నీరడి రవికుమార్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరడి సాయిలు,మాజీ సర్పంచ్ వేల్పుల సంతోష్,ఇస్తర్, గంగాధర్, గ్రామపెద్దలు, దేవన్న, పోశెట్టి, ముత్తన్న, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గంధం రాజేష్‌కు డా.బిఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలంగాణ రాష్ట్ర గోసంగి సంఘం అధ్యక్షులు,బోధన్ పట్టణానికి చెందిన గంధం రాజేష్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ 8వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ లో జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, సినిగేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ చేతులమీదుగా డా.బి. ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు-2024 ను తెలంగాణ గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జర్నలిస్ట్ గంధం రాజేష్ అందుకున్నారు. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బి.ఎస్.ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, కవులకు, రచయితలకు, స్వచంద సంస్థలకు ఈ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి సుమారుగా 300మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారని తెలిపారు. ఈ సందర్బంగా దళిత సామాజిక వర్గానికి గంధం రాజేష్ అందిస్తున్న సేవలను గుర్తించి సెలెక్షన్ కమిటీ నేషనల్ అవార్డు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియాలోని 6రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,తమిళనాడు,కేరళ, కర్ణాటక,పుదీచ్చేరి రాష్ట్రాల నుండి హాజరయ్యారని తెలిపారు.

# భారీగా కాంగ్రెస్‌లో చేరిన అనంతసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు



టైమ్స్ అఫ్ వార్త-చింతకాని

అంబటి వెంకటేశ్వరరావు నివాసంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో అంబటి వెంకటేశ్వరరావు నాయకత్వంలో అనంతసాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నూతలపాటి వెంకటేశ్వర్లు వారితోపాటు పలు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ అట్టి అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఉద్దేశంతోనే తాము కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నామని అనంతసాగర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్ , చింతకాని మండల పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, అనంతసాగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సింగారపు రవి, మండల కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కొప్పుల గోవిందరావు, గ్రామ జోనల్ ఇన్చార్జీలు తూము కోటేశ్వర రావు, బందెల నాగార్జున్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతి గోవిందరావు, మండల నాయకులు కొప్పుల గోవిందరావు, ఓర్సు వీరభద్రం, ఎస్కే అఫ్జల్, నాగులువంచ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం, ఆలస్యం బసవయ్య, బత్తుల శ్యాంసుందర్, ఇటుకల లెనిన్, చల్లా అచ్చయ్య, జాన్ పాట్ ఆదినారాయణ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (28-10-2024)MADK_times of varha main (13-2).qxd 10/28/2024 6:38 AM Page 4




## దళిత బంధు యూనిట్ల ను మంజూరు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

చింతకాని మండలం దళిత బంధు లబ్దిదార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసి దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన చింతకాని మండలంలో కొంతమంది లబ్ధిదారులకు సగం యూనిట్లు%ఱ% గ్రౌండింగ్ అయి సగం యూనిట్లు గ్రౌండింగ్ కాలేదని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీనికి మంత్రి%ు% స్పందిస్తూ త్వరలోనే యూనిట్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని దళిత మండల లబ్ధిదారులు తెలియజేశారు. %ు% ఈ కార్యక్రమంలో నారపొగు ఉమ శేఖర్ , జొన్నలగడ్డ పుల్లారావు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్ జానీ కుమారుడు సద్దాం హుస్సేన్ - రిజ్వానా బేగం వివాహ రిసెప్షన్ కు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు,తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రావినూతల గ్రామ శాఖ అధ్యక్షులు వట్టి కొండ రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు,మైనేని నారాయణ, బ ద్రు నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జమాలుద్దీన్, ఆవు నూరి సత్యనారాయణ, ఎస్ కే బాబా, కొమ్మినేని నాగేష్, బంధం సైదులు, ఎస్ కే బడే, కొమ్మినేని నర్సయ్య, యోమోను, యస్కె బాబా, బంధం సైదులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోమ్మిని మృతి పట్ల డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ సంతాపం



టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

చింతకాని మండలం రేపల్లేవాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమ్మిని పుల్లయ్య మృతి పట్ల డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సంతాపం తెలిపారు. వారి భౌతిక దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, బచ్చలికూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ తదితరులు పాల్గొన్నారు.

## మధిర అసెంబ్లీ బీఎస్పీ పార్టీ సమీక్ష సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



మధిర అసెంబ్లీ సమీక్షా సమావేశం చింతకాని మండల కేంద్రం లో అసెంబ్లీ అధ్యక్షులు గంధం వంశీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో నియోజకవర్గం లోని అన్ని స్థాయిలలో పార్టీ నిర్మాణం, అలాగే డిసెంబర్ 6న జరిగే అంబేద్కర్ గారి వర్ధంతి సభ గురించి,భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర ఉపేందర్ సాహూ,జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లెపొంగు విజయ్ కుమార్ మరియు జిల్లా కార్యదర్శి, మధిర అసెంబ్లీ ఇన్చార్జి దారేల్లి రమేష్,చింతకాని మండల అధ్యక్షులు ఉసికల నవీన్ , బిఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు కమల్ రాజ్, విష్ణు,సిద్దు, ప్రవీణ్, ఆనంద్, గోవిందు,పవన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఊషూ మెడల్ విన్నర్స్‌కు ఎమ్మెల్యే ప్రశంసలు







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

అంతర్జాతీయ స్థాయి ఊషూ ఛాంపియన్షిప్ లో మెడల్స్ సాధించిన విజేతలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త ప్రశంసించారు. ఇటీవల జార్జియా లోని బాటుమిలో జరిగిన ఓపెన్ ఇంటర్నేషనల్ ఊషు ఛాంపియన్షిప్ లో సబ్ జూనియర్, జూనియర్ కేటగిరిలో సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన ఆకాంక్ష యాదవ్, ఫారియా ఖానమ్, సాయి దిక్షిత్ లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో తన వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ జిల్లా అంటేనే క్రీడలకు పుట్టినిల్లని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చిన ఎండల సౌందర్య, నీఖత్ జరీన్, ఆనంద్ లాంటి వాళ్ళు ఎందరో ఉన్నారని గుర్తు చేసారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో కూడా రాణించడం వల్ల మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారన్నారు. ఊషు క్రీడాలో మెడల్స్ సాధించిన ఆకాంక్ష యాదవ్, ఫరియా ఖానమ్, సాయి దీక్షిత్ లు ఇంకా ఉన్నత శిఖరాలు అవరోదించాలని, కన్న తల్లి తండ్రులకు, జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడానికి కృషి చేస్తున్న అబ్దుల్ ఓమర్ కోచ్ ను ప్రతేకంగా అవినందించారు.

# ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం : భట్టి







**బోనకల్ మండలంలోని పలు గ్రామాల్లో రూ.11.10 కోట్ల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

**కలకోట లో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్ల పంపిణీ**

**చేప పిల్లల పంపిణీలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి క్షేమం, సంక్షేమం గురించి ఆలోచిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో రూ.3 కోట్ల 95 లక్షలతోహాతూటికుంట్ల నుంచి గోవిందాపురం ఎల్హాగ్రామానికి, బ్రాహ్మణపల్లి గ్రామంలో రూ. 2 కోట్ల 45 లక్షలతో బ్రాహ్మణపల్లి నుంచి రాపల్లి గ్రామానికి, కలకోట గ్రామంలో 1.50 కోట్ల రూపాయలతో కలకోట నుంచిహానారాయణపురం, ఆల్లపాడు నుంచి నారాయణపురం, చిరునోముల గ్రామంలో రూ. 3.50 కోట్ల రూపాయలతో చిరునోముల నుంచి దబ్బాకుపల్లి గ్రామాలకు బిటిహారోడ్డు నిర్మాణ పనులకుహాడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కలకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ సంక్షేమ శాఖ-ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ల ను డిప్యూటీ సీఎం పంపిణీ చేశారు. ఆ తర్వాత కలకోట పెద్ద చెరువులో చేపల పెంపకం కోసం ప్రభుత్వం 100% రాయితీపై ఇచ్చిన చేప పిల్లలను మత్స్య సహకార సంఘం సొసైటీ సభ్యులకుహాడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వృత్తిదారుల సమస్యలను పట్టించుకోలేదని వారికి కావలసిన సౌకర్యాలను కూడా అందించడంలో విఫలం చెందిందన్నారు. భవిష్యత్తులో కల్లుగీత కార్మికుల భద్రత కోసంహారక్షణ కవచం కిట్లు మెరుగైనవి వస్తే వాటిని కూడా పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. చేప పిల్లల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు రాష్ట్ర ప్రభుత్వం 100% రాయితీతో ఇస్తున్న చేప పిల్లల పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదనిహాడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హెచ్చరించారు. గత ప్రభుత్వంలో మాదిరిగా చేప పిల్లల పంపిణి, చేపల పెంపకంపై అవినీతి ఆరోపణలు వస్తే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. మత్స్య సహకార సంఘాలకు నాణ్యత కలిగిన చేప పిల్లలు పంపిన అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు,టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్, మాజీ జెడ్పిటిసి సుధీర్ బాబు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం పార్టీ శ్రేణులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్ జానీ కుమారుడు సద్దాం హుస్సేన్ - రిజ్వానా బేగం వివాహ రిసెప్షన్ కు సిపిఎం పార్టీ శ్రేణులు, విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, రైతు సంఘ నాయకులు, దొండపాటి సత్యనారాయణ, కొమ్మినేని పిచ్చయ్య, ఎర్రగాని నాగరాజు, జోనబోయిన గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్ కిరువైపులా ముగ్గు పోస్తున్న నాగులవంచ గ్రామ పంచాయతీ సిబ్బంది

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



మండలంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా నాగులవంచ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి బుద్దే చిరంజీవి ఆదేశాల మేరకు మెయిన్ రోడ్ కిరువైపులా ముగ్గు పోస్తున్న నాగులవంచ గ్రామ పంచాయతీ సిబ్బంది.

## పంట నష్టం పరిహారంలో ఎలాంటి అవకతవకలు జరగలేదు : రాపల్లి రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండలం పరిధిలోని రాపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం అంచనా లో అవకతవకలు జరిగాయని, స్థానిక ఏఈఓ బురదలో సైతం తిరిగి పకడ్బందీగా సర్వే నిర్వహించిన కానీ కొంతమంది పని కట్టుకొని అవస్తవాలు ప్రచారం చేస్తూ కొన్ని వార్తాపత్రికలు అదేపనిగా కానీ ప్రచురిస్తున్నాయని, అందులో ఎలాంటి వాస్తవం లేదని ఆదివారం మండలంలో పర్యటిస్తున్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు గ్రామ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజవాడ వెంకటేశ్వరరావు కర్నాటి బాబురావు, చింతపట్ల నరేష్ మోదుగు వెంకులు, వాసిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబటి ని పరామర్శించిన డిప్యూటి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

సినియర్ కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు గ్రామ మాజీ సర్పంచ్ అంబటి వీరయ్య ని నాగులవంచ గ్రామం లో పరామర్శించి,క్షేమ సమచారం తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క .కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులతోపాటు కుటుంబ సభ్యులు అం బటి వెంకటేశ్వరరావు, అంబటి లచ్చయ్య ,అంబటి శాంతయ్య అంబటి శరత్ తదితరులున్నారు

TIMES OF VARTHA (28-10-2024)MADK_times of varha main (13-2).qxd 10/28/2024 6:38 AM Page 5



## ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించిన జగ్గయ్యపేట శాసనసభ్యులు





టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ఆదివారం నాడు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చిన్న మండవ గ్రామంలో వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి స్వయంభు మూడు నామాల స్వామీ దేవాలయము నందు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించడం జరిగినది. ముందుగా ఎమ్మెల్యేకి చింతకాని మండల తెలుగుదేశం పార్టీ వారికి స్వాగతం పలికి శాలువతో సత్కరించడం జరిగినది. అనంతరము చిన్నమండవ గ్రామం సెంటర్లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తేలు కుంట శ్రీనివాసరావు, మండల యువత తాళ్లూరు రాము, చిన్నమండవ గ్రామ టిడిపి కార్యకర్తలు పరస గాని గోపి, పరస గాని తిరుపతిరావు, పరచగా వెంకట రాములు, పరుసగాని శ్రీకాంత్ , మరీదు భాస్కరరావు ,పరస కాని వంశి, మందమణి, సీతంపేట గ్రామ శాఖ మేడ త్రివేణి ,కిలారి తిరపయ్య, నాగులు మీరా తదితర కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పరిధి పెరిగిన సుడా...!

- సుడా పరిధిలోకి జిల్లాలోని వివిధ మండలాలు
**పదవులకు లైన్ క్లియర్**
- భట్టి చొరవతో మధిర నియోజకవర్గం పరిధి పెంపు
- మధిరకు మహర్దశ
- సుడా చైర్మన్ పదవిపై ఆశపడుతున్న మధిర నేతలు
- గతంలో కేవలం ఖమ్మం నియోజకవర్గానికి పరిమితమైన సుడా చైర్మన్ పదవి

టైమ్స్ఆఫ్ వార్త-ఖమ్మం:

స్తంభాద్రి పట్టణ అభివృద్ధి సంస్థ (సుడా)ను విస్తరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను శుక్రవారం జారీ చేసింది. 2017 అక్టోబర్ 24న 7 మండలాలు 46 గ్రామాలతో ఏర్పాటు చేసిన సుడాలో ఏడేళ్ల తర్వాత మళ్లీ అదే రోజు 9 మండలాలు 279 గ్రామ పంచాయతీలను కలపటం విశేషం. రఘునాథపాలెం మండలంలో కొత్తగా పాపటపల్లి, ఇర్లపూడి మల్లేపల్లి, చింతగుర్తి, వేపకుంట్లను కలిపారు. ఖమ్మం గ్రామీణ ప్రాంతంలోని కొత్తగా కాచిరాజుగూడెం, తనగంపాడు, ఆరకోడు, కొండాపురం, తిరుమలయపాలెం మండలంలోని 25 గ్రామాలు నేలకొండపల్లి మండలంలో 23 గ్రామాలు, ముదిగొండ మండలంలో 19 గ్రామాలు, చింతకాని మండలంలో 10 గ్రామాలు, కొడిజర్ల మండలంలో 11 గ్రామాలు, కల్లూరు మండలంలో 23 గ్రామాలు, పెనుబల్లి మండలంలో 17 గ్రామాలు, సత్తుపల్లి మండలంలో 12 గ్రామాలు, వేంసూరు మండలంలో 14 గ్రామాలు, తల్లాడ మండలంలో 19 గ్రామాలు, వైరా మండలంలో 23 గ్రామాలు, బోనకల్లు మండలంలో 18 గ్రామాలు, మధిర మండలంలో 20 గ్రామాలు, ఎర్రుపాలెం మండలంలో 23 గ్రామాలను కలుపుతున్నట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. సుడా పరిధిలో పాలేరు నియోజకవర్గంలో కొన్ని గ్రామాలు అదేవిధంగా మధిర నియోజకవర్గంలో కొన్ని గ్రామాలు వైరా నియోజకవర్గంలో కొన్ని గ్రామాలు అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు సుడా పరిధిలోకి తీసుకొని వచ్చారు. రాజకీయ ప్రయోజనాల కోసమేనా గతంలో సుడా




కేవలం ఖమ్మం నియోజకవర్గం అదేవిధంగా పాలేరు నియోజకవర్గం, మధిర నియోజకవర్గానికి పరిమితమైంది. కానీ రాజకీయంగా నాడు తెరాస ప్రభుత్వంలో కేవలం ఖమ్మం నియోజకవర్గానికి మాత్రమే సుడా చైర్మన్ పదవి దక్కింది. ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా ఖమ్మం నియోజకవర్గం నాడు సుడా చైర్మన్ పదవి దక్కటం ద్వారా ప్రస్తుతం మరి నియోజకవర్గానికి డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క వ్యవహరించడం వల్ల మధిర నియోజకవర్గ పరిధి పెరగడం ద్వారా మధిర నియోజకవర్గ నేతలు సుడా చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు నేతలు తమకు సుడా చైర్మన్ పదవి కావాలని ఆ నాయకుడి దగ్గర మొరపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ మధిర నియోజకవర్గానికి సుడా చైర్మన్ పదవి దక్కేటట్లు కనపడతా ఉంది.

## అభిమానులకు షమీ క్షమాపణలు

ముంబై: టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ షమీ అభిమానులు, భారత క్రికెట్ బోర్డు(బిసిసిఐ)కి క్షమాపణలు చెప్పా డు. ఇటీవలె షమి సోషల్ మీడియాలో ఓ ఎమోషనల్ వీడియోను పోస్ట్ చేశాడు. అతిత్వరలో తిరిగి రెడ్ బాల్ క్రికెట్‌కు తిరిగొస్తానని భరోసా ఇస్తూ పేర్కొన్నాడు. దీంతో ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీతో షమీ తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేస్తాడని భావించారంతా. కానీ సిరీస్ ప్రారంభ సమయానికి షమి పూర్తిగా కోలుకోవడంపై సందేహంగా ఉండటంతో షమీ లేకుండా 18 మందితో కూడిన భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. అయితే రీఎంట్రీపై అంచనాలను అందుకోకపోవడంతో బిసిసిఐకి, అభిమానులకు షమీ సారీ చెప్పాడు. 'తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను. బౌలింగ్ ఫిట్‌నెస్‌లో రోజురోజుకు మెరుగుపడుతున్నాను. మ్యాచ్‌కు, దేశవాళీ క్రికెట్‌కు సిద్ధంగా ఉండటానికి కఠోరంగా శ్రమిస్తున్నాను. కానీ అంచనాలకు అందుకోలేకపోయాను. క్రికెట్ అభిమానులు, బిసిసిఐకి క్షమాపణలు. అయితే అతిత్వరలో రెడ్ బాల్ క్రికెట్‌కు తిరిగొస్తాను" అని షమీ పేర్కొన్నాడు. 2023 వన్డే వరల్ కప్ అనంతరం చీలమండల గాయంతో షమి జట్టుకు దూరమయ్యాడు.

# మూసి ప్రక్షాళన మూసి పునర్జీవం సభకు ప్రజల మద్దతు

**లక్షలాదిగా తరలివచ్చిన మా అక్క చెల్లెల్లు నా తమ్ముల్లు**

**శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి,వేముల వీరేశం, మందుల సామేలు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో అడ్డగూడూరు మండలం మానాయకుంట గ్రామం బ్రిడ్జి వద్ద గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి మద్దతుగా మూసి ప్రక్షాళన మూసి పునర్జీవం కార్యక్రమంలో వేలాదిగా తరలివచ్చిన ప్రజలకు కార్యక్రమానికి బోనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల స్వామెల్. అదే విధంగా వేలాదిగా తరలివచ్చి మద్దతు పలికిన కాంగ్రెస్ పార్టీ అన్నదమ్ములకి అక్క చెల్లెలకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్డగూడూరు మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్ గారు, శాలిగౌరారం మండల అధ్యక్షుడు సమరం రెడ్డి గారు,మోత్కూర్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, గారు కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ గారు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.



## నమ్ముకున్న నాయకుడు కోసం అభిమాన గణం

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని



పెంట్యాల పుల్లయ్య అక్రమ అరెస్టును ఖండిస్తూ శాంతియుతంగా కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం పెంట్యాల పుల్లయ్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు మలుపు.. ప్రమాదాలకు పిలుపు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ మండల పరిధిలోని గాలిబ్ నగర్ నుండి కల్లడి వెళ్లే ప్రధాన రహదారిపై మూల మలుపు వద్ద రోడ్డుకు ఆనుకొని ఉన్న గుంత ప్రమాదాలను రమ్మంటున్నట్టుగా ఉంది.అటుగా వేళ్లే వాహనాలు ఏమరపాటుగా వెళితే వాహనాలు గుంతలో పడి ప్రమాదాలు చోటు చేసుకొనే అవకాశం ఉంది.దీంతో రాత్రి వేళ్ళలో ఈరోడ్డులో ప్రయాణం చేయాలంటే స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఈరోడ్డు గుండా ప్రతీ రోజు ప్రయాణం సాగించే వాహనదారులు సైతం భయభ్రాంతులకు గురౌతున్నారు. మూలమ లుపువద్ద రాత్రి సమయాల్లో ప్రయాణం చేసే వాహన దారులకు కనబడేవిధంగా రేడియం సిగ్నల్ తో సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని వాహనదారులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.చర్యలు తీసు కొంటామంటూనే కాలం వెళ్లదీస్తూ గుంతను పూడ్చకుండా అధికారులు జాప్యం చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామానికి చెందిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రమాదకర మూలమలుపు వద్ద రోడ్డుకిరువైపులా దట్టమైన చెట్లు,పిచ్చిమొక్కలు పెరగడంతో రాకపోకలు సాగించే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు సంభవిస్తున్నాయి.ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా?అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.గతంలో సూచిక బోర్డు సైతం లేదని పలుమార్లు ఆర్‌బి అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని వాహనదారులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబందిత అదికారులు, నాయకులు చోరవ తీసుకొని మూలమలుపువద్ద ప్రమాదకర గుంతను పూడ్చాలని,అలాగే రోడ్డుకి రువైపులా దట్టంగా పెరిగిన చెట్లను,ముళ్లపొదలను, పిచ్చిమొక్కలను తొలగించాల్సిన అవసరం ఏంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

టైమ్స్ఆఫ్ వార్త-ములుగు:



ములుగు జిల్లా పట్టణ కేంద్రంలోని గడిగడ్డ ప్రాంతంలోనీ ప్రభుత్వ బాలికల హాస్టల్ విద్యార్థులకు ఆదివారం కే.ఎస్.ఎస్. ఫౌండేషన్ నిర్వాహకులు తమ దాతృత్వం చాటుకున్నారు.చలికాలం సమీపిస్తుండడంతో విద్యార్థినులకు ఇబ్బంది కలగకుండా దుప్పట్లు, పిల్లలకు బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కే.ఎస్.ఎస్. ఫౌండేషన్ చైర్మన్ కోలా సందీప్ మాట్లాడుతూ.... మా ఫౌండేషన్ ద్వారా ఇదివరకు ఎన్నో సామాజిక సేవలు అందించామనీ అన్నారు. ములుగు పట్టణంలో ఈ ఎస్సీ, ఎస్టీ బాలికలకు ఈ చిన్న సహాయం అందించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏటూరు నాగారం ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, ములుగు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు శీలం మధు, ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, ములుగు పి.ఎ.సి.ఎస్. డైరెక్టర్ బైకని సాగర్, కన్నాయిగూడెం సోషల్ మీడియా అధ్యక్షుడు అంజన్ రావు, ములుగు టౌన్ మైనారిటీ అధ్యక్షుడు ఎం.డీ. ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 మెయిన్స్ ప్రశాంతం

**ఆఖరి రోజు పరీక్షకు 67.3% హాజరు ఈ నెల 21నుంచి 27వరకు సాగిన**

**పరీక్షలు రెండు కాలేజీల్లో మాస్ కాపీయింగ్ ఘటనలు, అభ్యర్థులపై చర్యలు**

హైదరాబాద్: రాష్ట్రంలో వారం రోజుల పాటు జరిగిన గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 21 నుంచి ప్రారంభమైన పరీక్షలు ఆదివారం సాయంత్రం 5 గంటలతో పూర్తయ్యాయి. మొత్తం 563 పోస్టులకు గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు 31,383 అభ్యర్థులతో పాటు హైకోర్టు ఆదేశాల మేరకు స్పోర్ట్ కోటాలో మరో 20మంది అదనంగా మెయిన్స్ ప రీక్షలు రాసేందుకు టిజిపిఎస్‌సి అనుమతి ఇచ్చిం ది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాల ను కేటాయించారు. అన్ని కేంద్రాల వద్ద ఎలాంటి అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు ప ర్యవేక్షించారు. కాగా, సివిఆర్ కాలేజీ ఘటనలో మాస్ కాపీయింగ్ పాల్పడుతూ ఓ మహిళా అభ్యర్థిని పట్టుపడగా, మరో రోజు నారాయణమ్మ కాలేజీలో ఓ అభ్యర్థినిని అధికారులు పట్టుకున్నారు. మాస్ కాపీయింగ్ పాల్పడిన ఇద్దరి ఆన్సర్ షీట్‌కు అధికారులు స్వాధీనం చేసుకుని వారిని డీబార్ చేశారు. ఈ మేరకు టిజిపిఎస్‌సి మాస్ కాపీయింగ్ కు పాల్పడిన అభ్యర్థిపై చర్యలు చేపట్టింది.

**67.3 శాతం హాజరు**



గూప్1 మెయిన్స్ పరీక్షలకు చివరి రోజు 67.3 శాతం హాజరు నమోదైంది. ఆదివారం జరిగిన పే పర్4 తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర అవతవరణ ప రీక్షకు 21,151 మంది అభ్యర్థులు హాజరైనట్లు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 2011 సంవత్సరంలో గ్రూప్ మెయిన్స్ పరీక్షలు జరుగగా, మళ్లీ ఇప్పుడే మెయిన్స్ పరీక్షలు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను టిజిపిఎస్‌సి విజయవంతంగా నిర్వహించింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ రెండు సార్లు రద్దు కాగా, మూడోసారి విజయవంతంగా పరీక్ష నిర్వహించిన మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేశారు. కాగా, ఈ నెల 21 నుంచి ఆదివారం వరకు విజయవంతంగా టిజిపిఎస్‌సి మెయిన్స్ పరీక్షలు నిర్వహించింది.

## జగదిగిరిగుట్ట నుండి తుంగతుర్తికి నూతన బస్సు సౌకర్యం

**ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట డిపోకు చెందిన ఎక్స్ప్రెస్ ఉదయం 4 30 నిమిషాలకు హైదరాబాదు జగద్గిరిగుట్ట నుండి సూర్యాపేట అక్కడనుండి తిమ్మాపురం నుండి సంగెం ,అన్నారం నుండి తుంగతుర్తి కి సాయంత్రం నాలుగు గంటలకు మరల తుంగతుర్తి నుండి గుండెపురి వెలిశాల తిరుమలగిరి మీదుగా మోత్కూరు బోనగిరి హైదరాబాద్ నైట్ ఆల్ట్ చేరుతుంది కావున ప్రజలు సకాలంలో ఆర్టీసీ బస్సులను సంప్రదించాలని ఆర్టీసీ మేనేజర్ మరియు సిబ్బందికోరుతున్నారు. ఈరోజు నూతన బస్సు గ్రామానికి వచ్చిన ఆనందంలో పస్తాల గ్రామం సంగెం ప్రజలు స్వాగతం పలికారు.. దరిదాపుగా 30 గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన ప్రజలు. పల్లె సీమలకు బస్సు సౌకర్యాలు మెరుగు పరచాలని ప్రజలు సజ్జనార్ గారికి కృతజ్ఞతలు తెలియపరిచారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
28-10-2024



## యాదాద్రి భువనగిరి జిల్లాలో

# రైతులకు ఎంఎస్‌పి హుష్ కాకి

- ధాన్యం కొనుగోళ్లకు నిరాకరించిన మిల్లర్లు
- కోతకు వచ్చిన వరి పంటనే కొనగోలు చేస్తున్న ఆంధ్ర దళారులు
- మిల్లర్ల కనుసన్నల్లో భారీగా అమ్మకాల
- క్వింటా రూ.1900 నుండి రూ.1930లకు బేరం
- కాకినాడ జిల్లాకు తక్ పట్టీలు లేకుండా ఎగుమతులు
- భువనగిరి జిల్లా వ్యాప్తంగా అంతంత మాత్రంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- భారీగా ఆదాయం కోల్పోతున్న భువనగిరి మార్కెటింగ్ శాఖ
- నిద్రమత్తులో మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖ అధికారులు






టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

అన్నదాతలు ఆరుకాలం కష్టపడి పండించిన ఖరీఫ్ ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేసేందుకు నిరాకరించడం, జిల్లా వ్యాప్తంగా ఐకెపి, ఏఎంసీ, ప సిఐ ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు అంతంత మాత్రంగా కొనుగోలు చేయడంతో ఆంధ్ర జిల్లాల దళారులు రైతుల పంట పొలాల వద్దకే వెళ్లి కోతకు వచ్చిన వరిపంట ఎకరాలలో కొనుగోలు చేస్తున్నారు, వ్యతిరేకించాల్సిన సంబంధిత అధికారులు ఉండిపోవడంతో చరిత్రలో మొట్టమొదటిసారిగా వరి ధాన్యం కొనుగోళ్ల దళారులు వినూత్న పద్ధతిలో కోతకు సిద్ధమైన వరి పంటను ఎకరాల్లో కొనుగోలు చేసి రైతుకు కనీస మద్దతు ధర చెల్లించకుండా, వారి అవసరాలను అదునుగా తీసుకొని ఒక వెయ్యి తొమ్మిది వందల రూపాయలకు క్వింటా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం పట్ల ఆశ్చర్య శక్తులు అవుతున్నారు.

రైతుల పండించిన ధాన్యాన్ని మార్కెట్ కి వచ్చిన తర్వాత కొనుగోళ్ళు చేసిన వారు ఏకంగా పంట పొలాన్ని కొనుగోలు చేసి, అతనే వరి కోత మిషన్ ద్వారా ధాన్యాన్ని క్వింటాకు ఇంతని చెల్లించి తీసుకుపోవడం ఆశ్చర్యాన్ని గెలుస్తుంది. ప్రతి మండలాల్లో ధాన్యాల కొనుగోలను పర్యవేక్షించేందుకు ప్రభుత్వ వేస్తా ఉన్నప్పటికీ దళారీలు వినూత్న పద్ధతులలో పంటను కొనుగోలు చేయడం ప్రధమం.

సహజంగా రైతులు పండించి మార్కెట్ కు తెచ్చిన దాన్యంలను గుర్తింపు పొందిన కమిషన్ ఏజెంట్లు సమయపాలన లేకుండా బీట్ నిర్వహించడం తక్ పట్టీలు జారీ చేయకుండా ఆంధ్రాకు చెందిన కాకినాడ, పెద్దాపురం జిల్లాలకు భువనగిరి వారి ధాన్యం దొడ్డి దారిన పరోక్షంగా మిల్లర్ల సహకారంతో తరలిపోతున్నదని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా సుదీర్ఘ చరిత్ర కలిగిన భువనగిరి మార్కెట్ కమిటీ పరిధిలో గుర్తింపు పొంది వరి ధాన్యం కొనుగోళ్లకు కమిషన్ ఏజెంట్లు లైసెన్సు పొంది ఉంటారు. వారి ఆధ్వర్యంలోనే ధాన్యం అమ్మకాలకొరకు బీట్ ను సకాలంలో నిర్వహించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించి రెండు శాతం కమిషన్ ను వారు తీసుకొని, మార్కెట్ కమిటీకి ఒక శాతం చెల్లించి తక్ పట్టీలు జారీ చేయాల్సి ఉంటుంది, ధాన్యాని కొనుగోలుదారులతో అక్షన్‌ను మార్కెట్ కమిటీ సూపర్వైజర్, కార్యదర్శి పర్యవేక్షణలో నిర్వహించాల్సి ఉంటుంది. అయితే జిల్లా మార్కెటింగ్ అధికారి, కార్యదర్శి, సూపర్ వైజర్లు, దళారులతో కుమ్మక్కు కావడంతో రైతులు వారి ధాన్యాలను క్వింటాకు వెయ్యి తొమ్మిది వందల నుండి 1930 రూపాయలకు ఆంధ్ర దళారులకు విక్రయించుకొని వెళ్ళిపోతున్నారు. ముఖ్యంగా కాకినాడ, పెద్దాపురం కు చెందిన బడా మిల్లర్లు కొందరి వ్యాపారస్తుల సహకారంతో సుమారు వేల క్వింటాళ్ల వారి ధాన్యాన్ని తక్ పట్టీలు లేకుండా కొనుగోళ్ళు చేసుకుని వెళ్లిపోయినట్లు విశ్వసించిన సమాచారం. అయితే భువనగిరి మార్కెట్ కమిటీకి రావాల్సిన పది లక్షల రూపాయల ఆదాయం హుష్ కాకి అయినట్లు రైతు సంఘాల నాయకులు అరపిస్తున్నారు. ఈ వ్యవహారమంత మార్కెటింగ్ శాఖ అధికారుల కనుసన్నలలో జరుగుతున్నదని బాహాటంగా అన్నదాతలు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఈ ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఐకెపి, ఏఎంసీ, పిఏసిఎస్, కొనుగోలు కేంద్రాల ద్వారా 6.16 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి క్వింటా ఏ గ్రేడ్ ధాన్యాన్ని రూ.2320 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యాన్ని రూ.2300 రూపాయలకు కొనుగోలు చేయాల్సి ఉంటుంది, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సన్నవడ్లకు అదనంగా ఎంఎస్‌పి కన్నా రూ.500లు చెల్లించి కొనుగోలు చేయాల్సింటుంది. అయితే ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలోపం కారణంగా యాదాద్రి జిల్లాలోని 15 మండలాల్లో కేవలం 47 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లను నత్తనడకన జరుపుతున్నట్టు సమాచారం. జిల్లా యంత్రాంగం యాదాద్రి జిల్లా వ్యాప్తంగా గుర్తించిన వడ్ల కొనుగోలు కేంద్రాలను సంబంధిత ఏజెన్సీలు ఎందుకు వడ్ల కొనుగోలు జరపడం లేదని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ లోపంతో జాప్యం చేరడంతో ప్రైవేట్ దళారులు పంట పొలాల దగ్గరనే వెళ్లి కొనుగోలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. యాదాద్రి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తేది 20 మే 2024 న సమావేశమై జిల్లావ్యాప్తంగా 39 బాయిల్డ్ రైస్ మిల్లులు కలిగి ఉన్నాయని, 2022-23 రబీ సీజన్లో 1,80,000 టన్నుల వరి ధాన్యం కొనుగోలు జరిగాయని వారు విడుదల చేసిన పత్రిక ప్రకారం లో తెలిపారు. 2023-24 సంబంధించి లక్ష 40,000 ధాన్యం తమ వద్ద నిల్వలు ఉన్నాయని, అంతేగాక రబి సీజన్ కి సంబంధించిన రెండు లక్షల 20వేల టన్నుల ధాన్యాన్ని దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి ధాన్యాలను తమ వద్ద నిలువలు ఉన్నయన్నారు. అయితే అప్పట్లో తెలిపిన పార్బాయిల్డ మిల్లర్ వద్ద ఉన్న ధాన్యం కెపాసిటీ 3 లక్షల టన్నులు మాత్రమేనని, మిగతా రెండు లక్షల 40 వేల ధాన్యం విలువలు మిల్లుల ఆవరణాలలో, ప్రభుత్వ మరియు ప్రైవేటు గోదాములలో నిలువలు ఉన్నాయని తెలిపారు, ప్రస్తుతం వారి మిల్లుల వద్ద స్థలం లేకపోవడంతో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యాన్ని దిగుమతి చేసు కోలేకపోయామని యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒక పత్రిక పట్టణంలో పేర్కొన్నారు. అంతేగాక తేది 5 అక్టోబర్ 2024 నా విడుదల చేసిన పత్రిక ప్రకటనలో జిల్లా వ్యాప్తంగా కలిగి ఉన్న 51 రైస్ మిల్లుల యజమాన్యాలుల సమావేశమై 2024-25 ఖరీఫ్ సీజన్ లో తమ వరి ధాన్యాలను దిగుమతి చేసుకోమని ఖరా ఖండి గా ప్రకటించారు. గతంలో ప్రభుత్వం నుండి తమకు రావాల్సిన సీఎంఆర్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు, కస్టోడియన్ చార్జీలు, డ్రై ఏజ్ చార్జీలు, రావాల్సిఉందని అందుకోసం రైతుల ధాన్యాలను దిగుమతి చేసుకోమని కరఖండిగా ప్రకటించారు. అయితే ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని మిల్లుల యజమానులు బహిరంగంగా తాము వరి ధాన్యాలను కొనుగోలు చేయమని ప్రకటించడం ప్రభుత్వానికి సవాల్ విసరడం ఎంతవరకు సమంజసమని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మిల్లర్లు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి మిల్లులలో ఉన్న స్టాకులను విజిలెన్స్ అధికారుల ద్వారా నిశితంగా పరిశీలింపచేస్తే వాస్తవాలను వెలిక తీస్తే రైతులకు న్యాయం జరుగుతుందని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు..!

**-గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బాల్యతండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలోని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నివాసంలో ఆయన సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి రెడ్యానాయక్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు విసుగెత్తి బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు. నూతన గ్రామపంచాయతీ అయిన బాల్యతండాను సమిష్టి కృషితో అభివృద్ధి చేసుకోవాలని రెడ్యానాయక్ వారిని కోరారు. పార్టీలో చేరిన వారిలో బాణోత్ ధర్మానాయక్, భూక్య రాములు,బాదావత్ కిషన్,భూక్య దేవుసింగ్,భూక్య రమేష్,భూక్య రవి, గుగులోతు హాథిరామ్, బాణోత్ శంకర్,భూక్య శంకర్,భూక్య రవి వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, నేరడ గ్రామ మాజీ సర్పంచ్ గుండోజు శ్రీనివాస్, నేరడ గ్రామ అధ్యక్షుడు మల్లెపాక మధు,యూత్ మండల ప్రధాన కార్యదర్శి జక్కుల సందీప్, బాల్య తండా బిఆర్ఎస్ నాయకులు జాటోతు కొండయ్య, బాణోత్ రాందాస్,భూక్య వెంకట్,భూక్య కొండయ్య, ధారవత్ శేఖర్,భూక్య చంద్రశేఖర్, బాదావత్ జలందర్,భూక్య గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన జక్కుల రమేష్ భార్య జక్కుల భాగ్యమ్మ మరణించగా విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ భాగ్యమ్మ భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మరిపెడ మాజీ ఆప్షన్స్ సభ్యులు ఎండి అయూబ్ పాషా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భర్తపురం కొమురెల్లి, ముత్యం సత్య నారాయణ, జక్కుల వెంకన్న, యాకయ్య, కొంపెల్లి రవి, జుజ్జూరి అనిల్, ఆరుద్ర శశి, మునిగేటి మల్లయ్య తదితరులు ఉన్నారు.

## మూసీ డ్రామా : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)..



చేస్తోందని, దీని వెనక ఉన్న విషయమేంటో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## అధికారికంగా సదర్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)..



సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాల న్నారు. యాదవులు రాజకీయంగా ఎదగాలనే అనిల్‌కుమార్ యాదవ్‌ను రాజ్య సభకు పంపించామన్నారు. భవిష్యత్‌లో రాజకీయాల్లో యాదవులకు సము చిత స్థానం కల్పిస్తామన్నారు. అప్పట్లో మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవులు పశుగ్రాసాన్ని పెంచుకునేవారనీ, మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దామనీ చెప్పారు. నగరాభివృద్ధికి యాదవులు అండగా నిల వాలనీ, ఎన్ని దుష్టశక్తులు అడ్డొచ్చినా హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేబాధ్యత కాంగ్రెస్‌పార్టీదేనని అన్నారు. మూసీ పరివాహక ప్రాంత వాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. కురు క్షేత్రంలో అధర్మం ఓడిందనీ, యాదవులు ధర్మంవైపు నిలబడాలని కోరారు.

# వంట నూనెలు పైపైకి!

(మొదటి పేజీ తరువాయి)..

ధరలను భరించాల్సిన రావచ్చు. ఇక కొత్త సోయాబీన్, వేరుశెనగ పంటలు అక్టోబర్ నుంచి మార్కెట్‌లలోకి వస్తాయని భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా దేశీయంగా వంటనూనెల ధరలు భారీగా పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దీంతో ప్రస్తుతం పండగల సమయంలో సామాన్యులపై మరో భారం పడింది. ఒక్క నెల రోజుల్లోనే 37 శాతం పామాయిల్ ధరలు పెరగడంతో సామాన్యులపై భారం పడుతోంది. అదే సమయంలో ఆవనూనె ధరలు 29 శాతం పెరిగాయి. ఇక సెప్టెంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 9 నెలల గరిష్ఠ స్థాయి 5.5 శాతానికి చేరిన సమయంలో చమురు ధరల్లో పెరుగుదల వచ్చింది. పామాయిల్ ధరలు 37 శాతం, ఆవనూనె 29శాతం, సోయాబీన్ నూనె 23 శాతం, సన్‌ఫ్లవర్ 23 శాతం, పల్లి నూనె 4 శాతం పెరిగాయి. మనకు అవసరమయ్యే వంటనూనెలో 58 శాతాన్ని దిగుమతుల ద్వారానే చేరుకుంటున్నాం. దీంతో గ్లోబల్గా రేట్లు పెరిగినా, ఇంపోర్ట్ డ్యూటీ పెరిగినా రిటైల్ ధరల్లో మార్పుంటుందని గుర్తుంచుకోవాలి. సాల్వెంట్ ఎక్స్ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈఏ) విడుదల చేసిన డేటా ప్రకారం, గ్లోబల్గా క్రూడ్ పామ్ ఆయిల్ ధర టన్నుకు 1,145 డాలర్లు (సుమారు రూ.95 వేలు) పలుకుతోంది. సోయాబిన్ ఆయిల్ ధర టన్నుకు 1,160 డాలర్లు (రూ.96 వేలు), సన్ ఫ్లవర్ ఆయిల్ ధర టన్నుకు 1,165 డాలర్లు(రూ.96,700) గా ఉంది. కిందటేడాది ఇదే టైమ్తో పోలిస్తే క్రూడ్ పామ్ ఆయిల్ రేట్లు 32 శాతం పెరగగా, సోయాబిన్ ఆయిల్ ధరలు 18 శాతం,సన్ఫవర్ ఆయిల్ రేటు 26 శాతం ఎగిశాయి. సుంకాలు పెంచాక రేట్లు పైకి : గత నెలలో వంట నూనెల దిగుమతులపై ప్రభుత్వం సుంకాలను పెంచింది. దీంతో ఈ ఏడాది ఆగస్టు వరకు నిలకడగా ఉన్న వంట వీటి ధరలు, సెప్టెంబర్ నుంచి పెరుగుతున్నాయి. కన్జ్యూమర్ అఫైర్స్ శాఖ విడుదల చేసిన డేటా ప్రకారం ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీ పెంచకముందు ఆవ నూనె రేటు లీటర్‌కు రూ.135 ఉండగా, ఈ నెల 24 నాటికి రూ.181కి, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర లీటర్‌కు రూ.126 నుంచి రూ.148 కి పెరిగాయి. సోయాబిన్ ఆయిల్ ధర లీటరుకు రూ.143 దగ్గర కొనసాగుతోంది. ప్రస్తుత ఆయిల్ ఇయర్



(నవంబర్ 2023- అక్టోబర్ 2024) లో వంట నూనె దిగుమతులు 1.65 కోట్ల టన్నులుగా రికార్డ్ అవుతాయని ఎస్ఈఏ అంచనా వేస్తోంది. అంతకు ముందు ఆయిల్ ఇయర్లో వంటనూనె దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 17 శాతం పెరిగి 1.47 కోట్ల టన్నులకు చేరుకున్నాయి. అప్పుడు దిగుమతి సుంకాలు తక్కువగా ఉండడంతో దిగుమతులు పెరిగాయి. కాగా వంట నూనెల వినియోగంలో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా ఇండియా కొనసాగుతోంది. వెజిటెబుల్ ఆయిల్ దిగుమతుల్లో టాప్‌లో ఉంది. ఇండియాలో ఆవనూనె, సోయాబిన్ నూనె, వేరుశెనగ నూనె ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నాయి.

### దిగుమతులు తగ్గించేందుకు :

దిగుమతులను తగ్గించేందుకు ప్రభుత్వ సంస్థలు నాఫెడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ రైతుల నుంచి మద్దతు ధరకే 28 లక్షల టన్నుల సోయాబిన్ ను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ సంస్థలు ఇప్పటికే హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర్ ప్రదేశ్ రైతుల నుంచి రబీ సీజన్లో 12 లక్షల టన్నుల ఆవాలను కొనుగోలు చేశాయి. మరోవైపు సరఫరాఇ తక్కువగా ఉండడంతో పామ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో ఇండియా, చైనా వంటి దేశాల్లో ఫుడ్ ఇన్‌ఫ్లేషన్ పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. ఈ ఆయిల్ ధరలు ఈ నెలలో ఇప్పటి వరకు 12.7 శాతం పెరిగాయి. ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్‌లలో వీటి ఉత్పత్తి తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

## రేవ్‌పార్టీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

(మొదటి పేజీ తరువాయి)..

కొందరు పోలీసులు కావాలనే టిల్లును తప్పించారని ఆరోపించారు. హోంశాఖ సీఎం వద్దే ఉన్నా ఎందుకు సమగ్ర విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని తాము చెబుతున్నది నిజమేనని మరోసారి రుజువైందన్నారు. "తెలంగాణలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తామన్న ప్రభుత్వ ప్రకటనలన్నీ డొల్లేనా? డ్రగ్స్ రహిత రాష్ట్రమంటే కేటీఆర్



కుటుంబ సభ్యులను తప్పించడమేనా?" అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు. "అక్రమ నిర్మాణాలంటూ పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మించిన ట్విటర్ టిల్లు ఫాంహౌసను ఇంతకాలం ఎందుకు కూల్చలేదు? జన్వాడ ఫాంహౌసలో దాచుకున్న ముఖ్యమైన ఫైళ్లన్నీ ఓ స్టార్ హోటల్‌కు తరలించారు. ఈ విషయం తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? టిల్లు బామ్మర్ది ఫాంహౌసలో జరిగిన రేవ్ పార్టీలో ఆయన కుటుంబ సభ్యులున్నా ఉద్దేశపూర్వకంగా తప్పించారు.